## బీఆర్ఎస్‌కు తెలంగాణ ముదిరాజ్ మహాసభ మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మిర్యాలగూడ, నవంబర్ 22 : బీఆర్ఎస్ మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావుకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంపూర్ణ మద్దతు తెలిపింది. బుధవారం పట్టంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలో అతి పెద్ద కులం ముదిరాజే అని తేల్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముదిరాజ్‌లకు కేవలం రూ.6 కోట్లను కేటాయించగా స్వరాష్ట్రంలో ముదిరాజ్‌ల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించి మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అన్ని పదవుల్లో ముదిరాజ్‌కుల ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సత్తయ్య, రాష్ట్ర కార్యదర్శి బోళ్ల వెంకట్, నాయకులు సీహెచ్.వీరేందర్, మెరుగు సంజీవ, కోల వెంకన్న, రామస్వామి, రోశయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భాస్కర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### బీఆర్ఎస్ గిరిజన సంఘం నాయకుడు వినోద్‌నాయక్

మిర్యాలగూడ, నవంబర్ 22 : ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై కాంగ్రెస్ నాయకుడు స్కైలాబ్‌నాయక్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వాటిని మానుకోకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారని గిరిజన సంఘం నాయకుడు వినోద్‌నాయక్ హెచ్చరించారు. బుధవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో ఉండి అనేక పదవులు అనుభవించిన ఆయన తన స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే మీద, బీఆర్ఎస్ నాయకులపై ఇష్టారాజ్యంగా మాట్లాడడం సరికాదన్నారు. మిర్యాలగూడలో నిర్మించిన సంత్ సేవాలాల్ భవన్‌కు స్కైలాబ్‌నాయక్ తండ్రి రాగ్యానాయక్ పేరుపెట్టి గౌరవించారని, అది కూడా మర్చిపోయి అవకాశవాద రాజకీయం చేస్తున్నాడని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బాల శ్రీనివాస్‌నాయుడు, శ్రీనునాయక్, ఆనంద్, విజయ్, శ్రీనివాస్, కొండలు, రవి, దత్తూనాయక్, నీరు కంటి శ్రీనివాస్, గోవింద్, రామారావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకుడు వినోద్‌నాయక్

# సకల జనుల సంక్షేమానికి బీఆర్ఎస్ భరోసా

- శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ
- మరోమారు ఆశీర్వదించడండి.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు


మిర్యాలగూడ పట్టణంలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి




మిర్యాలగూడ, నవంబర్ 22 : సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమానికి భరోసా ఏర్పడిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రకాశ్‌నగర్, నందిపహాడ్, అహ్మద్‌పుర, ఇస్లాంపుర, శాంతినగర్, సీతారాంపురం ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతి యాత్ర నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో గులాబీ శ్రేణులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రజలు పెద్ద ఎత్తున కదలివచ్చి ప్రచారంలో భాగస్వాములయ్యారు. మహిళా కోలాట బృందం ఎమ్మెల్యేకు స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల ప్రజలు గౌరవ ప్రదంగా ఉండడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే మిర్యాలగూడ మున్సిపాలిటీలో సంత్‌సేవాలాల్, అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే భవనాల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ప్రతివార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి సౌకర్యాలను మెరుగుపర్చినట్లు చెప్పారు. వివిధ కుల సంఘాలకు, అసోసియేషన్లకు ఉచితంగా స్థలాలను కేటాయించినట్లు చెప్పారు. నల్లగొండ బైపాస్ జంక్షన్, రాజీవ్‌చౌక్, సుందరయ్య జంక్షన్, ఈదులగూడ బైపాస్, హనుమాన్‌పేట ఫ్లైఓవర్, తడకమళ్ల క్రాస్ రోడ్డు వద్ద అభివృద్ధి పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. మున్సిపాలిటీల్లో రూ.856.30 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.511.65 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని 8వ వార్డులో మొత్తం రూ.4.40 కోట్లతో, 9వ వార్డులో రూ.5కోట్లతో, 11వ వార్డులో రూ.9.82 కోట్లతో, 46వ వార్డులో రూ.3.60 కోట్లతో, 47వ వార్డులో రూ.2.86 కోట్లతో, 28వ వార్డులో రూ.3.79 కోట్లతో, 43వ వార్డులో రూ.3.45 కోట్లతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. మరో మారు బీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. తెల్ల రేషన్‌కార్డుపై సన్న బియ్యం, రూ.5లక్షల బీమా, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, రూ.15లక్షల వరకు కేసీఆర్ ఆరోగ్య రక్ష, సౌభాగ్య లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు రూ.3వేల భృతి, రైతుబంధు సాయం రూ.16వేలకు, ఆసరా పింఛన్లు రూ.5వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. పదేండ్లుగా ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు పరిశీలించాలని, మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మాజీ వైస్ చైర్మన్ మగ్దూంపాషా, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మదార్‌బాబా, కమిలి భీమ్లానాయక్, కర్నె ఇందిర గోవిందరెడ్డి, అబ్దుల్ సలీం, ఎండీ. ఖాదర్, ఐల వెంకన్న, తేలుకుంట్ల శేఖర్, పలారపు సత్యనారాయణ, గంగుల భిక్షం, జానిపాషా, కొంక కోటయ్య, కర్నాటి వినోద్, ఖాజా, చంటి, కోల నాగరాజు, రమావత్ బాలు, మొండికత్తి లింగయ్య, అంజి, శ్రీను పాల్గొన్నారు.


బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న మహిళలు

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే

మిర్యాలగూడ : ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నల్లకుంట్ల శివరాములు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హామీ ఇచ్చారు. బుధవారం ప్రకాశ్‌నగర్‌కు చెందిన శివరాములు కుటుంబసభ్యులను ఎమ్మెల్యే కలిసి ఓదార్చారు. శివరాములు బీఆర్ఎస్ పార్టీ కోసం చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ 9వ వార్డు ఇన్‌చార్జి ఐల వెంకన్న, వార్డు అధ్యక్షుడు తేలుకుంట్ల శేఖర్, నాయకులు రమావత్ బాలు, సంకబుడ్డి సత్యం, మొండికత్తి లింగయ్య, ఐల శ్రీను, అంజి ఉన్నారు.


మిర్యాలగూడ రూరల్ : రాయినిపాలెంలో భాస్కర్‌రావుకు మద్దతుగా ప్రచారం చేస్తున్న సర్పంచ్ సౌజన్య, బీఆర్ఎస్ శ్రేణులు


దామరచర్ల : వీర్లపాలెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు


అడవిదేవులపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మిర్యాలగూడ అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే బాస్కర్‌రావు మిర్యాలగూడ నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మరో మారు ఎమ్మెల్యే బాస్కర్ రావును గెలిపించాలని కోరారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |